తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025
సంపుటి : 2
సంచిక : 339
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# హైదరాబాద్ నగర భవిష్యత్తుకు కీలకమైన ముందడుగు





- ఇక మొదటి దశ నిర్వహణ ప్రభుత్వానిదే..
- 13 వేల కోట్ల రుణం చెల్లింపునకు అంగీకారం.. కంపెనీ వాటా కింద ఎల్ అండ్ టీకి 2 వేల కోట్లు
- కంపెనీ ప్రతినిధులతో చర్చలు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కుదిరిన ఒప్పందం
- రెండో దశ మెట్రోకు మార్గం సుగమం.. హైదరాబాద్ నగర చరిత్రలో మరో అధ్యాయం
- ఎల్ అండ్ టీతో భాగస్వామ్య ఒప్పందం కుదిరితేనే రెండో దశకు అనుమతిస్తామని కేంద్రం షరతు
- ప్రతిష్ఠంభన తొలగించేందుకు చొరవ చూపిన సీఎం.. చర్చలకు వచ్చిన ఎల్ అండ్ టీ సీఎండీ
- రెండో దశలోనూ భాగస్వామి కావాలన్న సీఎం.. రవాణా వ్యాపారం వదులుకున్నామన్న సీఎండీ
- కావాలంటే మొదటి దశ ఇచ్చేస్తామని ఆఫర్.. స్వీకరించేందుకు సరేనన్న రాష్ట్ర ప్రభుత్వం
- మెట్రో చేతిలో 260 ఎకరాలు.. ప్రభుత్వమే అమ్ముకోవచ్చు.. అప్పు భారం కాదని అధికార్ల అంచనా

హైదరాబాద్, **(తరంగాలు)** హైదరాబాద్ నగర భవిష్యత్తుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. మెట్రో రైలు సేవలను నగరమంతా విస్తరించేందుకు అవసరమైన రెండో దశ, మూడో దశ మెట్రోల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. రెండు, మూడు దశల్లో ఏ రకంగానూ భాగస్వామ్యం పంచుకోవడానికి సిద్ధంగా లేని ఎల్ అండ్ టీ సంస్థను సాగనంపి, తొలిదశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో దేశంలోనే తొలి ప్రైవేటు మెట్రో.. ప్రభుత్వపరం అవుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎల్ అండ్ టీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. మెట్రో మొదటి దశ కింద ఉన్న రూ.13 వేల కోట్ల అప్పులను ప్రభుత్వం తీసుకోవడానికి అంగీకరించారు

మిగతా 2లో



2లో

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్




2లో

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

- సింఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత
- సిఎస్ రామకృష్ణారావు వెల్లడి




2లో

## సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఈడీ విచారణ

విచారణకు హాజరైన నటుడు జగపతిబాబు

రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి

## కేంద్రం ఆమోదం

- దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు



న్యూఢిలీ **(తరంగాలు)**దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా

మిగతా 2లో

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ



## పక్కదారిపట్టిన సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ

- వైకాపా సభ్యుడు రమేశ్ యాదవ్ వ్యాఖ్యలు
- క్షమాపణలు చెప్పాలని మంత్రుల డిమాండ్
- చర్చను నేటికి వాయిదా వేసిన చైర్మన్



## సీసీ సెంటర్‌ను పరిశీలించిన చంద్రబాబు

నిషేధిత పదార్థాలను తీసుకురాకుండా చర్యలు
అధికారులకు సిఎం ఆదేశం



తిరుమల **(తరంగాలు)** తిరుమలలో పీఏసీ - 5ను ప్రారంభించిన అనంతరం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని ఐసిసి సెంటర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రి నారా లోకేష్, రెవిన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా

మిగతా 2లో

# సీసీ సెంటర్‌ను పరిశీలించిన చంద్రబాబు

(మొదటి పేజీ (తరువాయి)



అత్యుత్తమ విధానాన్ని అనుసరించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్, మెషీన్ లెర్నింగ్ సాయంతో నిరీక్షణలో ఎంత మంది భక్తులు ఉన్నారో గుర్తించి అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతామని సంబంధిత అధికారులు వివరించారు. అలాగే భక్తుల వేచి ఉండే క్యూ కాంప్లెక్సుల్లో భక్తి భావన పెంపోందించేలా ఆధ్యాత్మిక వీడియోలను, శ్రీవారి చరిత్రను ప్రదర్శించాలని సిఎం ఆదేశించారు. తిరుమల కొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అలిపిరి వద్దే నిలువరించేలా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచే టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించిన సీసీ కెమెరాల సాయంతో అలిపిరి నుంచే రద్దీ హీట్ మ్యాప్ లను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీవారి ఏడుకొండలు ఏడు రంగులతో గ్రీనరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మానసిక ప్రశాంతత ఆలయాలలో మాత్రమే ఉంటుందని, ఆలయాల నిర్మాణాలకు, నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీంతో పాటు- టీటీడీ నిర్వహణలోని అన్ని దేవాలయాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

న్యూఢిల్లీ, సెప్టెంబర్25 బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహా పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు

## పక్కదారిపట్టిన సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ

అమరావతి,సెప్టెంబర్25సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఏపీ శాసన మండలిలో తీవ్ర గందరగోళం నెలకొంది. హామీలు అమలు చేయకుండానే సూపర్ హిట్ అంటూ కూటమి సర్కారు మోసగిస్తోందని వైకాపా సభ్యుడు రమేశ్ యాదవ్ ఆరోపించగా మంత్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హామీల అమలును జీర్ణించుకోలేకే వైకాపా నేతలు కడుపుమంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేసిన చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అంటూ సంబోధించిన వైకాపా ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా సభ్యుడు సీఎంను కుప్పం ఎమ్మెల్యే అని మాట్లాడారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రికార్డులను పరిశీలించి ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎంను అగౌరవపరిచినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఈడీ విచారణ

హైదరాబాద్,సెప్టెంబర్25 నటుడు జగపతిబాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరయ్యారు. జగపతి బాబుని నాలుగు గంటలపాటు- ఈడీ అధికారులు విచారించినట్లు- సమాచారం. సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఆయన్ను ఈడీ విచారణకు పిలిచింది. సాహితీ తరఫున పలు ప్రకటనలో నటించిన జగపతిబాబుకు, సాహితీ కంపెనీకి మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణల మధ్య ఈడీ విచారించింది. సాహితీ లక్ష్మీనారాయణ కంపెనీ అకౌంట్‌లో నుంచి జగపతిబాబుకు నగదు బదిలీ అయినట్లు- గుర్తించినట్లు- అధికారులు తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బులు బదిలీ అయినందున ఆయన్ని పిలిచి విచారించినట్లు- వెల్లడించారు. జగపతిబాబుకు సాహితి నుంచి వచ్చిన డబ్బులకు సంబంధించి సమాచారం తెలుసు కున్నామని అధికారులు స్పష్టం చేశారు. సాహితీ ఇన్ఫా, ప్రీ లాంచింగ్ పేరుతో అపార్ట్‌మెంట్లు-, విల్లాల నిర్మాణం పేరిట కొనుగోలుదారుల నుంచి రూ.248.27కోట్ల మేర వసూలు చేసి, నిర్మాణాలు చేపట్టకుండా మోసానికి పాల్పడిందని ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు సాహితీపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఈడీ దర్యాప్తు చేసింది.

# హైదరాబాద్ నగర భవిష్యత్తుకు కీలకమైన ముందడుగు

. హైదరాబాద్ మెట్రో రైల్ స్పెషల్ పర్పస్ వెహికిల్‌లో ఎల్ అండ్ టీ భాగమైన రూ.5,900 కోట్ల మొత్తంలో రూ.2000 కోట్లు వన్ టైం సెటిల్‌మెంట్ కింద చెల్లించేందుకు సమ్మతి తెలిపారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే మెట్రో తొలిదశ నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తుంది. రెండోదశ పనులకు మార్గం సుగమం అవుతుంది. ఒకప్పుడు దేశవ్యాప్తంగా మెట్రో రైలు నెట్‌వర్క్ పొడవులో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ నేడు తొమ్మిదో స్థానానికి దిగజారింది. నగర విస్తరణ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రెండోదశ కింద 2ఏ, 2బి పేరుతో 8 మార్గాలతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. మొత్తం 163 కిలోమీటర్ల అదనపు మెట్రో నెట్‌వర్క్ ఏర్పాటుపై కేంద్రంతో పలు దఫాలుగా చర్చలు జరిపింది. ఈ ప్రతిపాదనలపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. రెండో దశ పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుండగా, మొదటి దశను ఎల్ అండ్ టీ నిర్మించి నిర్వహిస్తోంది. రెండు దశల ప్రాజెక్టుల సమన్వయం కోసం ఎల్ అండ్ టీతో రాష్ట్ర ప్రభుత్వానికి కలిసి పని చేయడం మీద పక్కా విధివిధానాలతో ఒక ఒప్పందం(డెఫినిటివ్ అగ్రిమెంట్) ఉండాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండో దశ పనుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఏర్పాటుచేసే జాయింట్ వెంచర్‌లో భాగస్వామి కావాలని కూడా ఎల్ అండ్ టీని కేంద్రం ఆహ్వానించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండోదశ ప్రాజెక్టులో భాగస్వామిగా ఉండలేమని ఎల్ అండ్ టీ స్పష్టం చేసింది. డెఫినిటివ్ అగ్రిమెంట్‌పై సంతకం చేయలేమని తేల్చిచెప్పింది. ఎల్‌టీ-ఎంఆర్‌హెచ్-ఎల్‌లో ఉన్న తమ వాటాను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం కొనుక్కుంటానంటే విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది.

### రెండో దశలో ఉంటే బాగుండేది

ఈ పరిణామాల నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణపై గత ఏడాది నవంబరు నుంచి కొనసాగుతున్న ప్రతిష్ఠంభనను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్‌తో గురువారం భేటీ అయ్యారు. రెండో దశలో కూడా ఎల్ అండ్ టీ భాగస్వామిగా కొనసాగితే బాగుంటుందని ముఖ్యమంత్రి సూచించారు. ఈ తరహా వ్యాపారాల నుంచి ఎల్ అండ్ టీ తప్పుకుందని, అందువల్ల రెండో దశ మెట్రో పనుల్లో భాగస్వామిగా ఉండలేమని సుబ్రహ్మణ్యన్ స్పష్టం చేశారు. అయితే, రెండో దశను తాము నిర్మించుకుంటామని, రెండు దశల మధ్య సమన్వయం కోసం డెఫినిటివ్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ ఒప్పందంలో ఆదాయం, ఖర్చులను పంచుకోవాలనే అంశాలు ఉన్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వ సూచనలు కూడా ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదాయం పెరగకపోవడం, నిర్వహణభారం పెరగడంపై ఇప్పటికే ఆందోళనతో ఉన్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశతో కలిసి నడిచే ఒప్పందంపై సంతకం చేయడానికి తాము సిద్ధంగా లేమని ఎల్ అండ్ టీ సీఎండీ తేల్చిచెప్పారు. ఇదే తరుణంలో తొలిదశలో తమకున్న 90 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని మరోసారి గుర్తు చేశారు. దీంతో తొలి దశ ప్రాజెక్టును పూర్తిగా స్వాధీనం చేసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత తెలిపింది. ఈ సందర్భంగా తొలిదశ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చించారు. రూ.13 వేల కోట్ల అప్పు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, తమ వాటా కింద రూ.5,900 కోట్లు చెల్లించాలని సుబ్రహ్మణ్యన్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో 2022 జూలై 22న కుదిరిన ఒప్పందం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.3000 కోట్లు చెల్లించాలని, అందులో ఇంకా రూ.2,100 కోట్లు ఎల్ అండ్ టీకి చెల్లించలేదని గుర్తు చేశారు.

### ముందే చెప్పిన ఆంధ్రజ్యోతి

మెట్రో రైల్ నుంచి ఎల్ అండ్ టీ అవుట్ అని ఆంధ్రజ్యోతి ముందే చెప్పింది. వెళ్లిపోతామంటే ప్రభుత్వమే తీసుకునే యోచనలో ఉందని తెలుపుతూ ఈ నెల 18న ఆంధ్రజ్యోతి కథనం ఇచ్చింది. ఎల్ అండ్ టీతో చర్చల అనంతరం ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఆంధ్రజ్యోతి కథనం అక్షర సత్యమని స్పష్టమైంది.

### రూ.2 వేల కోట్లతో డీల్

రెండో దశ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు పొందడం కోసం మొదటి దశ ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశ ప్రాజెక్టు అప్పు 13 వేల కోట్లు తన మీద వేసుకొని, ఎల్ అండ్ టీ ఈక్విటీ వాటా కింద చెల్లించాల్సిన మొత్తంలో 2,000 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. త్వరలోనే చట్టపరమైన ఒప్పందం ద్వారా మెట్రో నిర్వహణ ప్రభుత్వ పరిధిలోకి రానుంది. ఇందుకు సంబంధించి రుణాలు ఇచ్చిన బ్యాంకులు, ఎల్ అండ్ టీ ఒప్పందాలపై న్యాయపరమైన చిక్కులన్నీ తొలిగిన తరువాత ప్రభుత్వ నిర్వహణలోకి వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, తొలిదశ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం మెట్రో నిర్వహణ చేపట్టిన సంస్థకు 260 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ భూమిని లీజు ప్రాతిపదికన వాణిజ్య అవసరాలకు వినియోగించుకునేలా ఒప్పందం ఉంది. ప్రభుత్వమే మెట్రో నిర్వహణ చేపట్టే అవకాశం ఉన్నందున భూములను విక్రయించడం ద్వారా కూడా నిధులు సమకూర్చుకునేందుకు వెసులబాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ నిర్వహణలోకి వచ్చిన తరువాత మొదటి దశ నిర్వహణ బాధ్యతలను పూర్తి స్థాయిలో ప్రభుత్వమే నిర్వహిస్తుందా? లేక మరేదైనా సంస్థతో ఒప్పందం చేసుకుంటుందా? అనే అంశంపైనా అధికారుల్లో చర్చ జరుగుతోంది.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

హైదరాబాద్,సెప్టెంబర్25 తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ -టె-లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం

(మొదటి పేజీ (తరువాయి)

రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది

. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది

.. రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ





హైదరాబాద్,డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు ఉచిత ఇ ఎన్ టి వైద్య పరిక్షలు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్ 25(తరంగాలు) ఖమ్మం : ప్రవీణ్ ఇ ఎన్ టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెవి,ముక్కు,గొంతు పరిక్షల ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గురువారం వంద మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి కోసం ఇ ఎన్ టి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిత్యం విధి నిర్వహణలో వుండే పోలీస్ సిబ్బందికి తమ చెవి,ముక్కు,గొంతు వంటి చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్య నిపుణుల సలహా,సూచనలతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవార్చుకోవాలని అన్నారు.సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %డ% అర్డర్ ప్రసాద్ రావు,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం,ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి,విజయబాబు,ఏఆర్ ఏసీపీ నర్సయ్య,సుశీల్ సింగ్,ఇన్స్పెక్టర్ మోహన్ బాబు,ఆర్ఐలు కామరాజు,శ్రీశైలం,సాంబశివరావు,నాగుల్ మీరా,డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ రఘు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**ముదిగొండ రఘు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**



పరకాల సెప్టెంబర్ 25 తరంగాలుబీ
పరకాల పట్టణం పెద్ద రాజిపేట గ్రామ నివాసి పద్మశాలి కులానికి చెందిన చేనేత కార్మికుడు ముదిగొండ రఘు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. రఘు ఫోటోకు పూలు వేసి నివాళులర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చుతూ తక్షణ సహాయం క్రింది పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

గతంలో గృహలక్ష్మి క్రింద ఇళ్ల మంజూరైతె ఉన్న ఇల్లును కూల కొట్టుకోవడం జరిగింది.కొంతమేరకు నిర్మాణం జరిగింది. తేదీ 21-09-2025న అనారోగ్యంతో ముదిగొండ రఘు మరణించడంతో కిరాయికి ఉన్నచోట శవాన్ని వేయనీయలేదు అందుచేత.. పరదాలు ఏర్పాటు చేసుకుని దహన సంస్కారాలు నిర్వహించారు. నేడు కురుస్తున్న వర్షానికి గజగజ వనుక్కుంటూ అదే పరదాల క్రింద మృతిని బార్య ఇద్దరు కూతుళ్లు తల దాచుకుంటున్న దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూసి చలించిన ఎమ్మెల్యే కార్యక్రమాల అనంతం కలవండి మీకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాను అని ఆ కుటుంబానికి దైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బిక్షపతి, ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నడికూడ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గాదె శంకరయ్య, రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నం మల్లారెడ్డి, మడికొండ శ్రీనివాస్, పంబ శ్రీనివాస్, ఉడుత సంపత్, పాడి కల్పణ, పెండల చంద్రమౌళి పద్మశాలి కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల సెప్టెంబర్ 25 తరంగాలుబీగురువారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన అన్ని సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఉత్సవం కావున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తాం

- **తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ**
- **కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం,శంకుస్థాపనలు**





ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్25(తరంగాలు) ఖమ్మం,కల్లూరు: కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వం,శంకుస్థాపనలు చేసారు.

కల్లూరు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే రూ.75 లక్షలతో నిర్మించిన షాదీఖాన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు.అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్,నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్,నోట్ పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...కల్లూరు జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం అనే కుగ్రామంలో పుట్టిన తాను,ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.10వ తరగతి తర్వాత ఇంటర్ లో చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు.గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు.తల్లిదండ్రుల తాపత్రయం,కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు.జీవితంలో మనం తల్లిదండ్రులు,టీచర్స్,ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు.సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తునా ్నమని,సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు.ఆర్థిక వ్యవస్థ సహకరించక పోయినా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం,కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం,స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు,75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు.కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని,డిజిటల్ తరగతులకు మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు.రాబోయే కొద్ది రోజులలో శాశ్వత హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు.అ నంతరం కల్లూరు లో 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం,రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు.కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి

పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,పీఆర్ ఎస్ఇ జి.వెంకట్ రెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్,కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి,కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్,తహసీల్దార్ పులి సాంబశివుడు,ఎంపిడివో చంద్రశేఖర్,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

- **రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు**
- **పోలీసుల నిర్లక్ష్యమే నష్టానికి కారణం..?**
- **విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మీ**




ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్ 25(తరంగాలు) ఖమ్మం: టూ వీలర్ పై వెళ్తున్న నన్ను,బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి,మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని,ఇంటూరి ధనలక్ష్మీ ఆరోపించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మీ మాట్లాడుతూ...అక్టోబర్ 14,2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు డీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి,తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని,మా బ్యాగులో ఉన్న డబ్బులు,బంగారు వస్తువులు పోయాయని,అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు.వైద్యం చేయించుకోవడానికి రూ.5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు.వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని,పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు.పూర్తి స్థాయిలో విచారణ జరిపి,న్యాయం చేయాలని వేడుకుంది.యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్ లో హాస్పటల్ వరకు వచ్చిందని,మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్,అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని,వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని,కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని,ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**జగన్మాత కు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహూకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, 25.తరంగాలు కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరిమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్..విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహుకరించారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆ దుర్గామాతతల్లి ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలను, యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు.

అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్



గౌడ్,రాజు,హరీష్, రాజేష్,విజయ్, మధుకర్,స ంతోష్, రాజేష్,నరేందర్,సురేష్, అనుదీప్,సురేష్, ప్రభాకర్,రమేష్,సాయి, హరీష్, బాలరాజు సత్యప్రసాద్, మహేష్,
యాకన్న,వల్లాల రాజేందర్ గౌడ్,వంగ సురేందర్ గౌడ్,వల్లాల శ్రావణ్ గౌడ్,తీగల మనోజ్ గౌడ్,మెంచు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
శుక్రవారం 26-9-2025

# మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు..

### ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం




పరకాల సెప్టెంబర్ 25 తరంగాలు
పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించడం జరిగింది, అనంతరం అన్న ప్రసాద వితరణ దాత ముడతనపల్లి రజిత - చేరాలు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు, శ్రీకాంత్, నిఖిల్, సాయి, రాకేష్, రాజేంద్రప్రసాద్, సత్యం, చరణ్, శివ, రజనీకాంత్, అశోక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడుని వెంటాడిన మృత్యువు..

### అనుమానస్పదంగా మృతి..

### బాలుడి హత్య కేసులో పోలీసుల దర్యాప్తు..



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.25, తరంగాలు:
అయ్యో బిడ్డ ఎంత దారుణం అయ్యింది అంటూ నారాయణపురం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆరేళ్ల బాలుడు పై ఉరేసి హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పందుల మనీష్ కుమార్ (6) అనుమాదస్పదంగా బుధవారం రాత్రి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం ఆరేళ్ల పసి బాలుడు ఏం పాపం చేశాడో తెలవదు అతని చంపేందుకు కుట్రలు పన్నారు. పందుల ఉపేందర్ - శిరీష దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారి రెండవ సంతానమైన మనీష్ కుమార్ ను గత జులై నెల చివరలో ఎవరో బాలుడని హత్య చేసేందుకు కత్తితో దాడి చేయగా అది బెడిసి కొట్టింది. మొదటిసారి బాలుడు మృత్యు గండం నుండి బయటపడ్డాడు. బుధవారం సాయంత్రం తన తల్లి శిరీష నా కుమారుడు భోజనం చేశాడని అనంతరం పడుకున్నాడని చెప్పి బతుకమ్మ పండుగ జరుగుతున్న తరుణంలో అదే కాలనీలో బతుకమ్మ ఆడుతూ ఉంది. రోజు బాలుడు ఆడుకుంటాడు ఇప్పటివరకు లేవలేదని గుర్తించిన బాలుడి నానమ్మ మంగమ్మ బాలుడిని చూసేసరికి మృతి చెందినట్లు గుర్తించింది.అనంతరం గ్రామంలోని ఓ ఆర్.ఎం.పి డాక్టర్ వద్దకి తీసుకెళ్లగా బాలుడు మృతి చెందినట్లు తెలిపాడానీ అనంతరం బాలుడని తన ఇంటికి తీసుకెళ్లారు. సుమారు ఒక గంట వ్యవధి తర్వాత బాలుడి మెడపై ఉరివేసినట్లు తన తండ్రి పందులు ఉపేందర్ గుర్తించి అదే కాలనీకి చెందిన మరో వ్యక్తికి తెలియజేయడంతో విషయాన్ని స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ కు సమాచారాన్ని అందించారు. వెంటనే కేసముద్రం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మర్డర్ మిస్టరీ పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏడాది కాలంలోపు ఒకే ఇంట్లో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఇలా వరుసగా జరగడం పట్ల తెలిసినవాళ్లే చేశారా.. ఇతర దుండగులు కావాలని పసి బాలుడు పై పసికన్నారా.. అంటూ ప్రజలు వాబోతున్నారు. గత తొమ్మిది నెలల క్రితం వారి చిన్న కుమారుడు నిహాల్ (4) రెండుసార్లు నీటి సంపులో పడి మృతి చెందాడు. హత్య చేసిన దుండగులను తక్షణమే పోలీసులు పట్టుకొని తగిన శిక్ష విధించాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల కష్టాలు తీరాలంటే కేసముద్రం మళ్లీ మహబూబాబాద్ పరిధిలోకి రావాలి

### -ఏఐసీటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్. 25, తరంగాలు:కేసముద్రం మండల కార్మికుల కష్టాలు తీరాలంటే ఈ మండలాన్ని మళ్లీ మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి చేర్చాలని ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి అన్నారు. కేసముద్రం మండలాన్ని మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి మార్చాలని కోరుతూ తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్యకు గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం మండలంలో భవన నిర్మాణ కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే దాదాపు 5 వేల మంది ఉన్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు, లేబర్ కార్డుల జారీ, పరిహారం క్లెయిమ్ దరఖాస్తుల కోసం తప్పనిసరిగా లేబర్ కార్యాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. గతంలో మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలో ఉన్నప్పుడు 18 కిలోమీటర్ల దూరంలోనే పనులు పూర్తయ్యేవని తెలిపారు. అయితే ఇప్పుడు తొర్రూరు పరిధిలోకి మార్చడంతో 32 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తోందని, దాంతో ఒకరోజు మొత్తం సమయం వృథా అవ్వడమే కాకుండా ఆ రోజు కూలీ కూడా కోల్పోతున్నారని తెలిపారు. రోజూవారీ కూలీతో కష్టపడి జీవనోపాధి నెట్టుకొస్తున్న కార్మికులపై ఇది అన్యాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా చేరాలంటే సమీపంలోనే కార్యాలయం ఉండాలని అన్నారు. అయితే తొర్రూరుకు వెళ్లి రావడం వల్ల కార్మికులు ప్రయాణ ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రోజు సంపాదన పోతుందని, ఈ పరిస్థితుల్లో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి అని మొగిలి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేసముద్రం మండలాన్ని మళ్లీ మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని రెవిన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, వాంకుడోత్ మొగిలి, ఎడ్ల శ్రీను, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే నిర్మాణ సమస్యల పరిష్కారానికి చర్యలు

- రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి
- ప్రతి 5 కిలోమీటర్లకు ఒక్క అధికారి నియమించి ఎన్ హెచ్ డ్రైనేజీ వ్యవస్థ పరిశీలన
- రైతుల సమస్యలు పరిష్కరించిన తర్వాతే ఎన్.ఓ.సి.జారీ
- పెనుబల్లి మండలం ముత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ రైతులతో చర్చలు జరిపిన మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25(తరంగాలు) ఖమ్మం : పెనుబల్లి :ఎన్.హెచ్.ఎ.ఐ.లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి,గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి పెనుబల్లి మండలం ముత్తగూడెంలో పర్యటించి ఖమ్మం%-%దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు ఇచ్చే రైతులతో చర్చలు జరిపారు.గ్రీన్ ఫీల్డ్ హైవేలో భాగంగా ముత్తగూడెం,రేజంష్ల,పెనుబల్లి,లింగాల ,కల్లూరు,వైరా ప్రాంతాలలో నిర్మాణమవుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో హైవే పై కలెక్టర్ తో కలిసి ముత్తగూడెం వద్ద ఎంట్రీ వైరా ఎగ్జిట్ వరకు మంత్రి ప్రయాణించి గ్రీన్ ఫీల్డ్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...నేషనల్ హైవే ప్రాజెక్ట్ పరిధిలో భూములు కోల్పోయే రైతుల బాధను ప్రభుత్వం సున్నితంగా పరిగణిస్తోందని,వారి భూ హక్కులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.భూములు కొల్పోయిన రైతులను ఇబ్బంది పెట్టకుండా అందుబాటులో ఉన్న స్థలంలో అప్రోచ్ రోడ్డు నిర్మించాలని అన్నారు. ప్రతి 5 కిలో మీటర్లకు ఒక అధికారికి బాధ్యత అప్పగించి వర్షాకాలం క్షేత్ర స్థాయి తనిఖీ నిర్వహించి అవసరమైన చర్యలు ఎన్.హెచ్.ఏ.ఐ.ద్వారా చేపట్టాలని అన్నారు.భూ సేకరణ చట్టం నిబంధనల ప్రకారం ఒక రైతుకు పొలం 2 లేదా 3 గుంటల భూమి మాత్రమే మిగిలిపోతే,రైతు ఆ భూమి అవసరం లేదు అనుకుంటే దానిని కూడా పరిహారం చెల్లించి సేకరించాలని అన్నారు.భూ సేకరణకు సంబంధించి పరిహారం సకాలంలో అందించాలని అన్నారు.జాతీయ రహదారికి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా పనులు పూర్తి చేయాలని,రహదారి నిర్మాణం కోసం సామాగ్రి తరలింపులో దెబ్బతిన్న మట్టి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు.రైతులు చెబుతున్న సమస్యలు పరిష్కారం చేసిన తర్వాత మాత్రమే జాతీయ రహదారి పనులు పూర్తి చేసినట్లు సర్టిఫికెట్ జారీ చేయాలని అన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ నేషనల్ హైవే పిడి దివ్య,ప్రజా ప్రతినిధులు,అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు ఆర్థికంగా ఎదగడమే.. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

### పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

### పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది



పరకాల సెప్టెంబర్ 25 తరంగాలుగురువారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆత్మకూరు, దామెర, నడి కూడా, పరకాల టౌన్, మండలాలకు చెందిన అర్హులైన 70 మంది లబ్ధిదారులకు 20 లక్షల 50వేల రూపాయల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేసామన్నారు. అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, డైట్ చార్జీల పెంపు, సన్న బియ్యం పంపిణీ,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు..

# తరచుగా గొడవలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తి అరెస్టు

### రిమాండ్ కు తరలింపు,ఖమ్మం టూ టౌన్ సిఐ బి.బాలకృష్ణ



ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్25 (తరంగా లు) ఖమ్మం: ఖమ్మం రమణ గుట్టకు చెందిన సంకినేని మహేష్ అను వ్యక్తి తరచుగా గొడవలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్ర తలకు విఘాతం కలిగిస్తున్నా డు.అదే క్రమంలో 22.09.25న వికలాంగుల కాలనీ నందు పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రభాకర్ అనే వ్యక్తిని మహేష్ అతని స్నేహితులు కలిసి దాడి చేసి కొట్టడం జరిగింది.ఇవే కాకుండా మహేష్ పై ఇప్పటివరకు ఏడు కేసులలో నిందితుడిగా ఉన్నాడు.అతన్ని ఆర్గనైజ్డ్ క్రిమినల్ కింద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.అతనిపై రౌడీషీట్ కూడా తెరవబడుతుంది.యువతకు హెచ్చరిక...అనవసరమైన గొడవలలో తలదూర్చి శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం టూ టౌన్ సిఐ బి.బాలకృష్ణ హెచ్చరించారు.

# బాల్య మిత్రులు పట్ల వెంకన్నకు, ఆర్థిక సహాయం



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్. 25, తరంగాలు: గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధి దన్నసరిలోని మా చిన్ననాటి మిత్రుడు పట్ల వెంకన్న, గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో పక్షవాతం పెరాల్సిస్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటూ ఎలాంటి జీవన ఉపాధి లేక కుటుంబం గడవక హాస్పిటల్ వెళ్లేందుకు కూడా కనీసం డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా వెంకన్న కుటుంబ ఆర్థిక దీన పరిస్థితినితెలుసుకొనికేసముద్రం 1993 ు 94 క్లాస్ మెంట్ %ూ ా జ%, బ్యాచ్, గ్రూపు అధ్యక్షులు :నల్లతీగల రవి,ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రులు విషయం తెలిసిన వెంటనే అందరూ కూడా

మంచి మనసుతో స్పందిస్తూ మిత్రుడికి ధైర్యం చెబుతూ వారి కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని చెబుతూ వారి కుటుంబానికి రూ, , 24000 / రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో1993 – 94 ఎస్ఎస్సి బ్యాచ్ క్లాస్ మెంట్ మిత్రులు , పోతు కంటి వీరభద్ర చారి బోనా నగిరి శ్రీధర్ ఐరన్ షాప్ పరంకుశం శ్రీధర్ ధరావత్ బాలు, మేడి శ్రీనివాస్,పోలేపాక శంకర్,కాలేపాక మహేందర్ పాస్టర్ జల్లే యాకాంబరం పట్ల రవి లింగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

**జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 25, తరంగాలు: గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, తో కలిసి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని క్యాజువాలిటీ, ఏఎంసీ, ఐసీయూ, గైనకాలజీ, జనరల్ మెడికల్ వార్డ్, అన్ని వార్డులు తిరుగుతూ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించారు.వైద్యం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని, పరిసరాలు వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్, విష జ్వరాలు,తదితర వైద్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చే వారికి వెంట వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారిని అడ్మిట్ చేసి వైద్య సేవలు అందించాలన్నారు.ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన ఆసుపత్రి వద్ద నిత్యం అవుట్ పోస్ట్ సిబ్బంది ఉండాలని, ప్రజలకు, వైద్యులకు రక్షణగా పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు.పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సిబ్బందికి హాస్పిటల్ వద్ద తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ తగు సూచనలు చేశారు.హాస్పిటల్లో పేషెంట్ల సహాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.హాస్పిటల్లో తీసుకుంటున్న చర్యల గురించి (ఇన్చార్జి) సూపరింటెంట్ డాక్టర్ జగదీశ్వర్ కలెక్టర్, ఎస్పీలకు వివరించారు.ఈ తనికెల్లో కలెక్టర్, ఎస్పీల వెంట (ఇన్చార్జి) సూపరింటెంట్ డాక్టర్ జగదీశ్వర్, వార్డుల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

నిజామాబాద్,సెప్టెంబర్25 నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44 వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. లారీని
ఢీకొట్టిన తర్వాత డివైడర్ పైకి ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. ఈ సకనమాదం పది మంది గాయడడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు.

నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు యూ–టర్న్ తీసుకుంటుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అభివృద్ధి అమలు..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
- మంగలితండ గ్రామంలో రూ.3కోట్ల 31 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరు.
- కూసుమంచి మండలంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ, సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





పాలేరు ఆర్సీ, 25సెప్టెంబర్ ( తరంగాలు) : ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలం మంగలితండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలితండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, ఈ రోజు అదనంగా మరో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. కోటి 63 లక్షల రూపాయలతో మంగళితండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రి ఈశ్వర మాదారం గ్రామంలో 10 లక్షలతో, తాళ్లగడ్డ తండా గ్రామంలో 10 లక్షలతో, పెరిక సింగారం గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నిరుద్యోగ యువత ర్యాలీ

## మద్దతుగా పాల్గొన్న బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి

ఖమ్మం,సెప్టెంబర్25 జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత కదం తొక్కారు. జాబ్ జ్యాలెండర్ విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని నినాదాలు చేశారు. దీంతో ఖమ్మం వీధులు నిరుద్యోగుల నినాదాలతో మార్మోగిపోయాయి. ఖమ్మం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొన్న మానుకోటలో, ఈ రోజు ఖమ్మంలో నిరుద్యోగ యువత రోడ్డెక్కిన తీరు చూస్తుంటే రేవంత్ రెడ్డి ఉద్యోగం త్వరలో ఊడిపోవడం ఖాయమనిపించిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీ జరిగిందని దేశమంతా ప్రచారం చేస్తున్నారు. కానీ, అసలైన ఓట్ చోరీ తెలంగాణలో జరిగింది అదే నిరుద్యోగు యువత ఓట్ల చోరీ అని విమర్శించారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 10 ఏళ్లు అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారం పోతుందేమో అన్న భయంతో నోటికొచ్చిన హామీ ఇచ్చింది. కానీ, తమకు ఉద్యోగాలు రాగానే నిరుద్యోగులను మరిచిపోయారు. ఎన్నికల్లో ప్రచార సామగ్రిని ఎలా వాడుకొని వదిలేస్తారో అలాగే నిరుద్యోగులను సైతం ప్రచారానికి బస్సు యాత్రలకు వాడుకొని వదిలేశారు. గ్రూప్ –1 ఉద్యోగాల రూపంలో తెలంగాణ ఉద్యోగాల చోరీ కూడా బట్టబయలు అయింది. ఇప్పుడు ఆ ఓట్ల చోరీని కప్పిపుచ్చుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిరుద్యోగులను ఓడించడానికి లాయర్లకు కోట్లు– ఖర్చు చేస్తుంది అని రాకేశ్ రెడ్డి ఆరోపించారు.

# ఎసిబికి చిక్కిన మోమిన్ పేట వ్యవసాయాధికారి

వికారాబాద్,సెప్టెంబర్25 మోమిన్ పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారి భూపతి జయశంకర్, ఫర్టిలైజర్ షాప్ అనుమతుల కోసం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. ఒక ఫర్టిలైజర్ షాప్ లైసెన్స్ కోసం జయశంకర్ లంచం డిమాండ్ చేశారు. మొదటగా రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేయగా, చివరికి రూ. 75 వేలకు అంగీకరించారు. లైసెన్స్ అనుమతులు ఇచ్చిన తర్వాత, మొదటి విడతగా రూ. 50 వేలు లంచం తీసుకుంటు–న్న సమయంలో ఏసీబీ అధికారులు అతన్ని పట్టుకున్నారు. వికారాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఈ వివరాలను వెల్లడించారు. అవినీతికి వ్యతిరేకంగా ఏసీబీ అధికారులు చర్యల కోసం తరలించారు. ప్రభుత్వ శాఖలలో లంచం తీసుకోవడం నేరం అని, అటు–వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

# ఇంటూరి భద్రమ్మ విగ్రహం వద్ద నాయకుల నివాళి

**- హాజరైన ఎంపీ వద్దిరాజు, మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యేలు కందాళ, చంద్రావతి .**



పాలేరు ఆర్సీ 25, సెప్టెంబర్ ( తరంగాలు) : జిల్లా బీఆర్ఎస్ నాయకులు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, బానోతు మంజుల బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బీ రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్, కాసాని సైదులు, పడిశాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

## సంపాదకీయం

# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్–1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్ధాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### యధాతథంగా ఇసుక వ్యాపారం
### దాడులకు చలించని అక్రమార్కులు



ఆదిలాబాద్,సెప్టెంబర్25 ఇసుకకు ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో వ్యాపారు లకు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి ఇసుక దందాను ఎంచుకుంటున్నారు.ఇసుక రవాణాను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు జోరుగా ఇసుక తరలిస్తూ నిల్వ చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా దందా మాత్రం ఆగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఇసుకను తోడుకుని అమ్ముకోవడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తుంది. ప్రస్తుతం వరదనీరు గంగలోకి రావడంతో ఇసుక తీసే వీలులేక ప్రస్తుతం తాంసి(కె) నుంచి పిప్పల్‌కోటి మీదుగా కప్పర్ల, బండల్‌నాగాపూర్, పొచ్చేర, లేకపోతే సావర్గాం, జంధాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్నారు. తాంసి(కె) వద్ద గంగాలోని ఇసుక బాగుండడంతో భారీ రేటు కూడా పలుకడంతో ట్రాక్టర్‌ల యాజమానులు, వ్యాపారులు పెన్‌గంగ నది నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు ట్రాక్టర్ ద్వారా ఒక్కొ ట్రాక్టర్ ద్వారా రెండు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రింపు ఇసుకను రూ.3 నుంచి నాలుగు వేలకు విక్రయిస్తున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెన్‌గంగ నుంచి ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నా ఫలితం కానరావడం లేదు. గ్రామాలలో స్థానికంగా ఉన్న చిన్నచిన్న అవసరాల మేరకు ఇసుకను వాడుకునేం దుకు ఇచ్చిన అవకాశాన్ని దర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్‌లకు, ఇతర అవసరాలకు ఇసుకను రవాణా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇసుకు పెన్‌గంగా నది నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తూ ట్రాక్టర్‌లు పట్టుబడితే నామమాత్రంగా జరిమానా విధిస్తూ చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక వ్యాపారులు తమ పంథాను మార్చుకోకుండా ఇసుకను తరలిస్తున్నారు. పెన్‌గంగా నదితీరం నుంచి గంగాపై భాగంలో ఇసుకను రవాణా చేసే వ్యాపారులు ఇసుక డంప్పులను ఏర్పాటు చేసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. పెన్‌గంగా నది నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ఇసుక కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం పెన్‌గంగా నదిలోకి వరదనీరు చేరితే ఇసుక తీసే అవకాశం ఉండదు.. ప్రస్తుతం గంగలో నుంచి కూలీల ద్వారా ఇసుకను తీసుకువచ్చి గంగనది తీరంలో మైదాన ప్రాంతంలో డంపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఆ వైపుగా చూడకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ పెన్‌గంగాను తోడేయం మానడం లేదు.

# ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలి

### సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు



కర్నూలు,సెప్టెంబర్25 రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలె త్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4–5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావిం చారు. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుం డగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరం గాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.

# శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

- పూర్తిస్థాయికి రెండు జలాశయాలు
- ఆయకట్టు రైతుల్లో ఆనందం



నాగార్జునసాగర్ నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసా గుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేం దుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావ డంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వా యర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.







## హైదరాబాద్‌లో హెచ్‌సీఏ జీసీసీ

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో ప్రముఖ అమెరికా కంపెనీ కొలువు తీరింది. అమెరికా, బ్రిటన్ దేశాల్లో 195 ఆస్పత్రులు, 2500 కేర్ సెంటర్ల ద్వారా వైద్య సేవలందిస్తున్న 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసింది. సత్వా నాలెడ్జ్ పార్కులో నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ జీసీసీ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ ఏడాది చివరికి ఈ జీసీసీ కోసం 7.5 కోట్ల డాలర్లు (సుమారు రూ.665.25 కోట్లు) ఖర్చు చేయనున్నట్టు హెచ్‌సీఏ హెల్త్‌కేర్ గ్లోబల్ కేపబిలిటీ నెట్‌వర్క్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ చెప్పారు. ప్రస్తుతం ఈ కేంద్రంలో 1100 మంది పనిచేస్తున్నారు. వచ్చే ఏడాది చివరికి ఉద్యోగుల సంఖ్య 3,000కు పెరగనుంది.

# ఎఫ్ఎంసీజీకి జీఎస్‌టీ తంటా




న్యూఢిల్లీ: జీఎసటీ రేట్ల తగ్గింపు అమలు చేయడం ఎఫ్ఎంసీజీ కంపెనీలకు పెద్ద తలనొప్పిగా మారింది. చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో రూ.10, రూ.5, రూ.2 ఎంఆర్‌పీకి అమ్మే వస్తువుల ధర ల్ని, జీఎసటీ 2.0 సంస్కరణలతో పావ లా నుంచి 55 పైసల వరకు తగ్గించి అమ్మాల్సి వస్తోంది. అయితే తగ్గిన ధరలకు సరిపడా చిల్లర లేక అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాలు, గ్రామీణ ప్రజల నుంచి ఈ సమస్య ఎక్కువగా ఉందని రిటైల్ వ్యాపారులు చెబుతున్నారు.

డిసెంబరు వరకు ఇంతే

సాధారణంగా ఎఫ్ఎంసీజీ కంపెనీలు రెండు నెలల వినియోగానికి సరిపడా వస్తువులను మార్కెట్‌లో విడుదల చేస్తుంటాయి. జీఎసటీ రేట్ల తగ్గింపుపై ఈ నెల మొదటి వారంలో గానీ కంపెనీలకు స్పష్టత రాలేదు. నవంబరు వరకు మార్కెట్‌లో విడుదల చేసే వస్తువుల ఎంఆర్‌పీ ధరలను కంపెనీలు ఇప్పటికే ముద్రించేశాయి. ఇపుడు జీఎసటీ తగ్గింపునకు అనుగుణంగా రేట్లు తగ్గించినా, చిల్లర సమస్య ఎదురవుతోంది. ఈ కారణంగా ఆయా ప్యాకెట్లలోని వస్తువుల పరిమాణం పెంచి, డిసెంబరు నుంచి పాత ఎంఆర్‌పీ ధరలకే మార్కెట్‌లో విడుదల చేయాలని కంపెనీలు యోచిస్తున్నాయి.

'ఇది తాత్కాలిక సమస్య. ప్యాకెట్‌లోని వస్తువుల పరిమాణం పెంచడం ద్వారా నెలన్నర నుంచి రెండు నెలల్లో ఈ సమస్యను అధిగమిస్తాం' అని పార్లే ప్రొడక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ మయాంక్ షా చెప్పారు. నువామా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ సీనియర్ అధికారి అభనీశ్ రాయ్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.




## ఫోన్‌పే రూ 12000 కోట్ల ఐపీఓ

న్యూఢిల్లీ: ప్రపంచ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ గ్రూప్ అనుబంధ సంస్థ ఫోన్‌పే కూడా తొలి పబ్లిక్ ఆఫరింగ్‌కు (ఐపీఓ) రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఐపీఓ వివరాలను గోప్యంగా ఉంచేందుకు ఈ సంస్థ కాన్ఫిడెన్షియల్ ప్రీ-ఫైలింగ్ మార్గాన్ని ఎంచుకుంది. ఐపీఓ ద్వారా ఫోన్‌పే రూ.12,000 కోట్ల వరకు నిధులు సమీకరించాలనుకుంటున్నదని, ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతిన జరగనుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఓఎఫ్ఎస్ ద్వారా కంపెనీ వాటాదారులైన వాల్‌మార్ట్, టైగర్ గ్లోబల్, మైక్రోసాఫ్ట్ మొత్తంగా 10 శాతం వరకు వాటాను విక్రయించనున్నాయని వారన్నారు. 2016 ఆగస్టులో ప్రారంభమైన ఫోన్‌పే డిజిటల్ చెల్లింపులతోపాటు బీమా, రుణాలు, వెల్త్ సేవలనూ అందిస్తోంది.

# ఈ 7 మందికి తమలపాకులు ఒక వరం..



తమలపాకులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, జీర్ణ లక్షణాలను కలిగి ఉన్నాయి, ఇవి నిజంగా ఆరోగ్యానికి ఒక వరం లాగా పనిచేస్తాయి. మరీ ముఖ్యంగా ఈ 7 మందికి తమలపాకులు ప్రయోజనకరంగా ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఈ ఆకులు ఎవరికి ఎక్కువ ప్రయోజనాలను ఇస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**జీర్ణ సమస్యలు :**
గ్యాస్, మలబద్ధకం లేదా ఆమ్లత్వంతో బాధపడేవారికి తమలపాకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

**మధుమేహ వ్యాధిగ్రస్తులు:**
తమలపాకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పరిశోధన ప్రకారం, వీటిని తీసుకోవడం మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**శ్వాసకోశ సమస్యలు :**
తరచుగా దగ్గు, జలుబు లేదా శ్వాస సమస్యలతో బాధపడేవారికి, తమలపాకు ఒక ప్రభావవంతమైన నివారణ. ఇది శ్లేష్మం సన్నబడటానికి, గొంతు క్లియర్ చేయడానికి సహాయపడుతుంది.

**అలసట కలిగే వారికి:**
తమలపాకులను తినడం వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. ఇది అలసట, బలహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది.

**ఎముకలు, కీళ్ల నొప్పులు:**
ఆర్థరైటిస్ లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారికి, తమలపాకు ఒక వరం లాంటిది. దీని ఔషధ గుణాలు మంట, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

**దుర్వాసన:**
తమలపాకులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. దీనిని నమలడం వల్ల దుర్వాసన తొలగిపోతుంది. దంతాలు, చిగుళ్ళు బలపడతాయి.

**చర్మ సమస్యలు:**
చర్మపు దద్దుర్లు లేదా ఇన్ఫెక్షన్లు ఉన్నవారికి తమలపాకు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని శోథ నిరోధక లక్షణాలు చర్మపు మంట, దురదను తగ్గిస్తాయి.

# డెంగ్యూతో బాధపడుతున్నారా?





: డెంగ్యూ అనేది డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే, దోమకాటు ద్వారా వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. దీని లక్షణాలు అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, చర్మపు దద్దుర్లు వంటివి ఉంటాయి. కొన్ని సందర్భాలలో, వ్యాధి తీవ్రంగా మారి రక్తస్రావం, అవయవాల వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీయవచ్చు. డెంగ్యూకు నిర్దిష్ట చికిత్స లేదు, కాబట్టి లక్షణాల ఉపశమనానికి విశ్రాంతి తీసుకోవడం, ద్రవాలు ఎక్కువగా తీసుకోవడం, వైద్యుల సలహా మేరకు మందులు వాడటం ముఖ్యం. అంతేకాకుండా, ఈ సమయంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

ఏం తినాలి?

డెంగ్యూ రోగులు ముందుగా హైడ్రేటెడ్‌గా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లు, గోరువెచ్చని నీరు, తాజా పండ్ల రసం, హెర్బల్ టీ తాగాలని చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసం ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. నారింజ, కివీస్, జామ, స్ట్రాబెర్రీ వంటి విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి సహాయపడతాయి.

జీర్ణవ్యవస్థపై ఎక్కువ ఒత్తిడి పడకుండా ఉండటానికి గంజి, కిచిడి, కూరగాయల సూప్ వంటి తేలికపాటి భోజనం తినండి. ఆకుకూరలలో ఇనుము పుష్కలంగా ఉంటుంది. డెంగ్యూ సమయంలో కారంగా, ప్యాక్ చేసిన ఆహారాలను నివారించండి, ఎందుకంటే ఇవి శరీరాన్ని బలహీనపరుస్తాయి. తగినంత నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

ఈ విషయాలను కూడా గుర్తుంచుకోండి

వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు తీసుకోండి.

తగినంత విశ్రాంతి తీసుకోండి.

కెఫిన్, ఆల్కహాల్ మానుకోండి.

పరిసరాలు శుభ్రంగా ఉంచండి.

ఆరోగ్యకరమైన ఆహారం తినండి.

## స్వీట్లు ఎక్కువగా తినడం వల్ల కంటి చూపు దెబ్బతింటుందా?

స్వీట్స్ అంటే ఇష్టపడని వారు ఎవరూ ఉండరు. అయితే, చక్కెర ఎక్కువగా తినడం వల్ల కంటి చూపు దెబ్బతింటుందా? ఈ విషయంపై ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యానికి హాని కలుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక చక్కెర వినియోగం మధుమేహానికి దోహదం చేస్తుంది, ఇది రెటీనాలోని చిన్న రక్త నాళాలను ప్రభావితం చేసే తీవ్రమైన కంటి వ్యాధి అయిన డయాబెటిక్ రెటినోపతి ప్రమాదాన్ని పెంచుతుంది.

ఈ స్థితిలో, కంటి చూపు క్రమంగా క్షీణిస్తుంది. ముఖ్యంగా, ఈ సమస్య మధుమేహ రోగులకు మాత్రమే పరిమితం కాదు, అధిక మొత్తంలో చక్కెరను తీసుకునే ఆరోగ్యకరమైన వ్యక్తులు కూడా ప్రమాదంలో పడవచ్చు. దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల కళ్ళు ఒత్తిడికి గురవుతాయి. దృష్టిపై ప్రభావం చూపుతాయి. అందువల్ల, ఆరోగ్యకరమైన కళ్ళ కోసం చక్కెరను తక్కువగా తీసుకోవడం ముఖ్యం.

**స్వీట్లు కళ్ళకు ఎలా హాని కలిగిస్తాయి?**

శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు, అది నేరుగా రెటీనాను ప్రభావితం చేస్తుంది. అధిక చక్కెర స్థాయిలు రెటీనాలోని చిన్న రక్త నాళాలను బలహీనపరుస్తాయి, దీనివల్ల అవి ఉబ్బుతాయి. కొన్నిసార్లు రక్తం లేదా ద్రవం లీక్ అవుతాయి. ఈ పరిస్థితి చివరికి డయాబెటిక్ రెటినోపతిగా అభివృద్ధి చెందుతుంది, ఇది దృష్టిని ప్రభావితం చేస్తుంది. క్రమం తప్పకుండా చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల రెటీనా తగినంత ఆక్సిజన్ పొందకుండా నిరోధిస్తుంది, ఇది అసాధారణమైన కొత్త రక్త



నాళాలు ఏర్పడటానికి దారితీస్తుంది. కళ్ళలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది, ఫలితంగా దృష్టి మసకబారుతుంది లేదా అంధత్వం కూడా వస్తుంది. చక్కెర కంటి లెన్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది, ఇది కంటిశుక్లం అభివృద్ధికి దారితీస్తుంది. కాబట్టి, చక్కెర ఎక్కువ తీసుకోవడం మంచిది కాదు.

# ఏ సర్టిఫికెట్ సినిమాకు

## పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి పలువురు నెటిజన్ల విమర్శలు





పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు

మాజీ నార్కోటిక్స్ అఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ అఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ అస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.



# జయం రవికి మరో షాక్

## ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు

తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భర్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను



అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

# వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్



ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వడ చెన్నై ఫస్ట్ పార్టులో అండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్. కాగా మరి సీక్వెల్‌లో ఎవరెవరు సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారనేది ఆసక్తిగా నెలకొంది.



# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?

తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది.

ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు.

కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# ఓజీ షోలో విషాదం

## స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.